వైద్యుల రక్షణకు చట్టాలు అవసరం



సుప్రీంకోర్టు డాక్టర్ల శ్రేయస్సు కోసం, వారి భద్రత కోసం ప్రభుత్వాలకి గైడెన్స్ ఇవ్వడం హర్షించదగ్గ విషయం. ప్రజా సేవలో ఉన్న వైద్యులపై అనేకచోట్ల దాడులు జరుగుతున్నాయి. ఈ దాడులు ఆగాలంటే ఇలాంటి చట్టాలు అవసరం. ప్రజల్లో చైతన్యం రావాలి. ప్రతి చిన్న విషయానికి అతిగా స్పందించి దాడులకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటే అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఉండదు.

–డాక్టర్ రమేష్, పీహెచ్‌సీ, పెదవడ్లపూడి



నిఘాతో వెకిలి చేష్టలకు చెక్ పెట్టాలి



మెడిసిన్ చదివే సమయంలో విద్యార్థినులపై కొందరు అధ్యాపకులు వెకిలి చేష్టాలకు పాల్పడుతూ ఉంటారు. వారి పరిధిలో ప్రాక్టికల్ మార్క్స్ ఉండటం వలన దానిని అలుసుగా తీసుకుని వారు అలా ప్రవర్తిస్తూ ఉంటారు. చేసేది లేక అన్ని భరించాల్సిన పరిస్థితులు నెలకొంటాయి. ప్రభుత్వాలు అన్ని మెడికల్ కళాశాలలపై నిఘా ఏర్పాటు చేసి, వేధింపులకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

– డాక్టర్ సుజిత, డైక్ సెంటర్ వైద్యురాలు, తెనాలి

క్లుప్తంగా

నవులూరులో ఉచిత వైద్యశిబిరం



మంగళగిరి: నవులూరు పుట్టతోటలోని నాగేంద్రస్వామి కళ్యాణ మండపంలో ఆదివారం సుబ్రహ్మణ్యస్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గుండె, నేత్ర, దంత, మహిళలకు సంబంధించిన గర్భకోశ వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. శిబిరంలో డాక్టర్లు పి.వినయ్‌కుమార్, జి.అనూష, ఎ.శేషగిరి, ఎ.రాధిక సేవలు అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కె.రామకృష్ణారెడ్డి, కె.రత్నకుమారి, ధనలక్ష్మి, ఫైన్ ఫౌండేషన్ చైర్మన్ డీజీ నాయక్, తిరుమలరెడ్డి, వంగపాటి శ్రీనివాసరావు, అన్నే వివేకానంద, తమ్మిన సాయి వినయ్, రామిరెడ్డి, ధర్మారావు పాల్గొన్నారు.

తొమ్మిది మంది జూదరుల అరెస్ట్

మంగళగిరి: నగర పరిధిలోని పెదవడ్లపూడి ఫ్లై ఓవర్ కింద పేకాటాడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. వీరి నుంచి రూ.15,100 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి జూదరులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వృద్ధాప్యం ఎవరికీ శాపం కారాదు

తెనాలి: వృద్ధాప్యం ఒక శాపంలా కాకుండా వరంలా ఉండాలని ఇందుకు వృద్ధులకు మనోధైర్యంతో పాటు వారి కుటుంబ సభ్యుల సహకారం కూడా ఉండాలని పావులూరి ట్రస్ట్ వ్యవస్థాపకుడు, గుడివాడ ఏఎన్నార్ కాలేజీ విశ్రాంత ప్రిన్సిపల్ పావులూరి శ్రీనివాసరావు అన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక కవిరాజ పార్కులోని వీజీకే భవన్‌లో ఏర్పాటైన సభకు అసోసియేషన్ అధ్యక్షుడు మొవ్వా సత్యనారాయణ అధ్యక్షత వహించారు. 'వార్ధక్యంలో ఆనందం' అనే అంశంపై శ్రీనివాసరావు మాట్లాడారు. వయోభారంతో మానసిక అశాంతికి గురికారాదని సూచించారు. వయసు కారణంగా వచ్చే అనారోగ్యాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, వ్యాధులు దరిచేరితే తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. అందరితో కలిసిమెలసి ఉండాలన్నారు. తన జీవితానుభావాలతో నేటి తరానికి తగిన మార్గదర్శనం చేయాలని కూడా చెప్పారు. ఆధ్యాత్మికతను అనుసరిస్తూ మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని చెప్పారు. మొవ్వా సత్యనారాయణ చేస్తున్న సమాజ సేవను అభినందిస్తూ తనవంతు ఆర్థిక సాయంతో సేవలను అందిస్తానని చెప్పారు. కార్యదర్శి ప్రసాదం పూర్ణచంద్రరావు, వేంకట సత్యనారాయణ, అజ్గర్ అలీ, చలమయ్య, రాజేంద్రప్రసాద్ ప్రభృతులు పాల్గొన్నారు.

సత్రం సేవలు అభినందనీయం

నగరంపాలెం: దశాబ్దాల తరబడిగా సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ అన్నారు. సాంబశివపేట ఒకటో వీధి చుండూరు వెంకటరత్నం, నాగమ్మ సత్రంలో ట్రస్టీల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు, నోటు పుస్తకాలు, పెన్నులు, మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. చుండూరు దామోదర్‌రావు మాట్లాడుతూ తాతయ్య, నాయనమ్మల జ్ఞాపకార్థం మొదట్లో చలి వేంద్రాలు, 1965లో సత్రాన్ని నిర్మించి వందలాది మందికి ఆశ్రయం కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు జుజ్జూరు శేష ప్రభాకరరావు, కార్యదర్శి రంగా రామకృష్ణ, కొనగళ్ల సత్యం, ఆలమూరు విజయలక్ష్మి, కోట శేషగిరి, ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ మల్లేశ్వరరావు, దేవదాయ శాఖ ఏసీ వి.అనుపమ, ఈఓలు ఎంవీఎస్.వర్మ, మానుకొండ విజయ పాల్గొన్నారు.


బీపీ మండల్ సిఫార్సులను అమలు చేయాలి



నెహ్రూనగర్: దేశంలో బీసీల అభ్యున్నతి కోసం బీపీ మండల్ సిఫార్సు చేసిన 40 డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బీపీ మండల్ జయంతిని పురస్కరించుకుని అమరావతి రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీ మండల్ సిఫార్సుల కారణంగా విద్య, ఉద్యోగాల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయని గుర్తు చేశారు. ఇంకా ఆయన ప్రతిపాదించిన డిమాండ్లను కేంద్రం అమలు చేయడం లేదని మండిపడ్డారు. కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఓబీసీ కులగణన చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జీఆర్ భగత్ సింగ్, కొణిదెల మురళీకృష్ణ, వలివేటి దుర్గారావు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో బహుళ ప్రయోజనాలు

- రసాయన ఎరువులతో నిర్జీవంగా మారుతున్న భూములు
- సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలంటున్న అధికారులు



సిద్ధంగా పశువుల ఎరువు

తాడేపల్లిరూరల్: అధిక దిగుబడులను ఆశించి రైతులు విచక్షణా రహితంగా రసాయన పురుగుల మందులు వాడడం వల్ల భూములు నిర్జీవంగా మారుతున్నాయి. బహుళ ప్రయోజనకారులైన సూక్ష్మ జీవులు నశించడం వల్ల వాటి ద్వారా లభించే సేంద్రియ పదార్థాలు, సూక్ష్మ పోషక పదార్థాలు పూర్తిగా అదృశ్యమవుతున్నాయి. దీనివల్ల మొక్కల్లో పెరుగుదల నశిస్తుంది. ఉద్యాన పంటల్లో సమగ్ర యాజమాన్యాన్ని రైతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు. ముఖ్యంగా ఉద్యాన పంటల్లో 50 శాతం సేంద్రియ, 50 శాతం రసాయన ఎరువులు వాడితే మంచి దిగుబడులు పొందవచ్చని ఉద్యాన శాఖ అధికారులు సూచిస్తున్నారు.

సేంద్రియ ఎరువులు అంటే....

సేంద్రియ ఎరువుల్లో పశువుల ఎరువు, మేకలు, గొర్రెలు ఎరువు, వర్మీ కంపోస్టు ప్రముఖమైనవి. వీటిల్లో మొక్కలకు కావాల్సిన ప్రధాన పోషకాలైన జింక్, మెగ్నీషియం, మాంగనీస్, బోరాన్ తదితరాలు మొక్కలకు దొరుకుతాయి. తక్కువ ధరలో ఎక్కువ పోషకాలు లభించే ఏకైక సేంద్రియ ఎరువు కోళ్ల ఎరువు మాత్రమే. కోళ్ల ఎరువులో ఎక్కువ మొత్తంలో నత్రజని 3 శాతం, భాస్వరం 2.5 శాతం, పొటాష్ 1.2 శాతం ఉంటాయి. ఉద్యాన పంటలైన కూరగాయల పంటలకు ఎకరానికి 500 కేజీల కోళ్ల ఎరువు సరిపోతుంది. ఈ ఎరువును రసాయన ఎరువుతో కలిపి వాడితో 20 నుండి 25 శాతం నత్రజనిని ఆదా చేయవచ్చు.

పచ్చికోళ్ల ఎరువు వద్దు...

పచ్చికోళ్ల ఎరువును ఎట్టిపరిస్థితుల్లో మొక్కలకు వేయరాదు. దానిలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉండడం వల్ల వేరు వ్యవస్థ మాడిపోయి మొక్కలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. అందుకే కోళ్ల ఎరువును సేకరించాక బాగా మాగిన తరువాత మొక్కలకు వేసుకోవాలి. ఒక టన్ను కోళ్ల ఎరువును 15 కేజీల సూపర్ ఫాస్పేట్ కలిపితే తొందరగా కుళ్లిపోతుంది. కోళ్ల ఎరువును సాధారణంగా మొక్కలు నాటడానికి 20 రోజుల ముందుగా వేయాలి.

నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



విద్యుత్ దీపాలతో అలంకరించిన శ్రీకృష్ణ మందిరం

తాడేపల్లిరూరల్: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించనున్నట్లు తాడేపల్లి శ్రీకృష్ణ మందిరం కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. వారు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, 7 గంటలకు పంచామృతాలతో అభిషేకములు, 8 గంటలకు గోపూజ, 9 గంటలకు తులసి పూజ, 11 గంటలకు అన్నసంతర్పణ, సాయంత్రం 4 గంటలకు ఉట్టికొట్టే కార్యక్రమం, సాయంత్రం 6 గంటకు శ్రీ పుష్పయాగం, శ్రీకృష్ణ అష్టోత్తర శతనామావళి, 6.30 గంటలకు స్వామివారికి ఉయ్యాల సేవ (పవళింపు సేవ), రాత్రి 7 గంటలకు డ్యాన్ బేబీ డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహించనున్నామని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను జయప్రదం చేయాలని కోరుతున్నామని చెప్పారు.

విజయకీలాద్రిపై శ్రీకృష్ణాష్టమి మహోత్సవాలు

తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్య క్షేత్రంపై సోమవారం శ్రీ కృష్ణాష్టమి మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి మంగళా శాసనములతో శ్రీకృష్ణా జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం 9 గంటలకు రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామికి అభిషేకం, 9.30 గంటలకు సామూహిక శ్రీమద్ భగవద్గీత పారాయణ, సాయంత్రం 5.30 గంటల నుండి శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ, అష్టోత్తర శతనామార్చన, క్షీర తర్పణం, శ్రీకృష్ణ అవతార వైభవం, విశేష ప్రసాద నివేదన, మంగళా శాసనం, తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు నిర్వహించనున్నామని భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తరించవలసిదిగా కోరుచున్నామని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి



సంప్రదాయ దుస్తుల్లో నృత్యం చేస్తున్న చిన్నారులు



తాడేపల్లిరూరల్: మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను యువతకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ అట్లూరి విజయబాబు అన్నారు. ఆదివారం ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి విజయవాడ క్లబ్‌లో సంస్కృతి- 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లెటూరి వాతావరణం, వస్త్రధారణ, చిరుధాన్యాలతో పంటలు ఇలా మన పూర్వీకుల జీవన విధాన్ని తెలిపేలా చేసిన ఏర్పాట్లు అందరికీ ఆకట్టుకున్నాయి. సంప్రదాయ దుస్తులను విద్యార్థులు ధరించారు. మన పూర్వీకులు తినే ఆహారం, పిండి వంటలు ప్రదర్శనలో ఉంచారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ విజయబాబు మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులకు, భవిష్యత్ తరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుత ఆధునిక జీవన శైలిలో మన పూర్వీకుల ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు తెలపడం ద్వారా భవిష్యత్ తరాలకు మన సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్సిమ్రన్, ప్రముఖ వైద్యులు జి.సురేంద్ర, విజయవాడ క్లబ్ సెక్రటరీ సతీష్‌చంద్ర పాల్గొన్నారు.

అలరించిన భక్తి సంగీత విభావరి



నగరంపాలెం: స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆదివారం మహతీ స్వర సుధ 24వ వార్షిక సినీ సౌరభాల భక్తి సంగీత విభావరి నిర్వహించారు. అతిథులు నూతలపాటి తిరుపతయ్య, ఆలయ కమిటి ఉపాధ్యక్షులు లంకా విజయబాబు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. గాయనీ, గాయకులు వై.హేమమాలిని, సీహెచ్ రాజ్యలక్ష్మి, కె.అన్నపూర్ణ, ఎన్.లక్ష్మి, ఎం.కృష్ణ, సిహెచ్.నాగపల్లవి, బి.ప్రద్యుమ్న, జి.వీరయ్య, వి.మధుబాబు, కె.శివప్రసాద్, ఎ.వీర రాఘవన్ తదితరులు అలనాటి సినీ, భక్తిగీతాలు ఆలపించారు. కీబోర్డుపై కె.రవిబాబు, తబలపై పి.బాలాజీ, బి.ప్రసాద్‌లు వాయిద్యాన్ని అందించారు. కార్యక్రమంలో వ్యాఖ్యాత బి.కృష్ణప్రసాద్, కె.మదన్‌మోహనరావు పాల్గొన్నారు.

బడుగుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు మండల్



బీపీ మండల్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మంగళగిరి: బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన మహానుభావుడు బీపీ మండల్ అని బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్ పేర్కొన్నారు. పట్టణంలోని జాతీయ రహదారి వెంట ఉన్న బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీపీ మండల్ జయంతి ఆదివారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఓబీసీ చైర్మన్‌గా 3,743 కులాలుగా జనాభాలో 52 శాతంగా ఓబీసీలు ఉన్నారని వారికి విద్య ఉద్యోగ రంగాలలో 27 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రతిపాదించి బడుగుల జీవితాలలో వెలుగులు నింపిన బీపీ మండల్ కృషి అభినందనీయమన్నారు. 1979లో రెండో జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్‌గా నియమించబడి దేశవ్యాప్తంగా పర్యటించి ఎంతో క్లిష్టమైన ఓబీసీల స్థితిగతులను అధ్యయనం చేసి రెండేళ్ల స్వల్పకాల వ్యవధిలోనే ఓబీసీల అభ్యున్నతికి 40 సిఫార్సులతో నివేదిక సమర్పించిన మేధావి మండల్ అని కొనియాడారు. నివేదిక సమర్పించి 44 సంవత్సారాలు అయినప్పటికీ వారు ప్రతిపాదించిన రెండు మూడు సిఫార్సులు తప్ప మిగతావి అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఉప్పాల రాజ్‌కిరణ్, కాగితాల స్వాతిగౌడ్, ఉడతా శ్రీనివాసరావు, తిరువీధుల కిరణ్, కాట్రు ధనుంజయ్, కొల్లి నాగేంద్ర, బాలాజీ, కొమ్మాకుల విజయభాస్కర్, దానగౌడ్ పాల్గొన్నారు.

ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీతో రోగికి మేలు



మాట్లాడుతున్న డాక్టర్ ఉప్పటూరి హేమంత్

గుంటూరు మెడికల్: ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీల వల్ల రోగికి అనేక ప్రయోజనాలు ఉంటాయని గుంటూరు అమృత హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ హేమంత్ ఉప్పుటూరి చెప్పారు. ఢిల్లీలో ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు వరల్డ్ న్యూరోసైన్సస్ సమ్మిట్ నిర్వహించారు. వివిధ దేశాల నుంచి ప్రముఖ న్యూరోసర్జన్లు, న్యూరాలజిస్టులు హాజరయ్యారు. సమ్మిట్‌లో డాక్టర్ హేమంత్ ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కొద్దిపాటి గాటు పెట్టి ఆపరేషన్ చేయటం ద్వారా రోగి చాలా త్వరగా కోలుకుంటాడని తెలిపారు. ఆపరేషన్ సమయంలో రోగికి నొప్పి తక్కువగా ఉంటుందన్నారు. ఆస్పత్రిలో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం ఉండదని, ఆపరేషన్ చేసిన రోజే ఆస్పత్రి నుంచి ఇంటికి వెళ్లిపోవచ్చని వెల్లడించారు. సంప్రదాయ శస్త్రచికిత్సలతో పోలిస్తే ఈ సర్జరీల్లో రక్తస్రావం చాలా తక్కువగా ఉంటుందని, ఆపరేషన్ల సమయంలో రక్తం ఎక్కించాల్సిన అవసరం కూడా ఉండదన్నారు. ఆపరేషన్ చేసేందుకు కేవలం ఒకటి నుంచి రెండు సెంటీమీటర్ల మేర కొద్దిపాటి గాట్లు పెడతారని, ఆపరేషన్ అనంతరం ఎలాంటి కోతలు, గాట్లు, శరీరంపై కనిపించవచ్చని పేర్కొన్నారు.

ఏఈఎల్‌సీ ఆస్తులను దోచిపెట్టేందుకు కుట్ర



సమావేశంలో నినాదాలు చేస్తున్న దళిత, క్రైస్తవ సంఘ నాయకులు

నెహ్రూనగర్: ఏఈఎల్‌సీ ఆస్తులను క్రైస్తవ ఇతరులకు దోచిపెట్టేందుకు, ఏఈఎల్‌సీ సంస్థలోని కొంత మంది స్వార్థ పరులు ప్రయత్నిస్తున్నారని దళిత, క్రైస్తవ, భీమ్ సేన నాయకులు ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం లాడ్జిసెంటర్‌లోని భీమ్‌సేన కార్యాలయంలో దళిత, క్రైస్తవ నాయకులతో కలసి భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు నేలపాటి నాగభూషణం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సంస్థకు చెందిన వ్యాపార సముదాయాల్లో క్రైస్తవ ఇతరులు చేరినట్లు ఆరోపించారు. అంబేడ్కర్ భావాజాలంతో, ఆయన ఆలోచన విధానాన్ని తమ జాతికి చేర్చాలనే లక్ష్యంతో లాడ్జిసెంటర్‌లోని ఏఈఎల్‌సీ వ్యాపార సముదాయంలో వ్యాపారాలు నిర్వహించే క్రైస్తవ ఇతరులు ఇక్కడ అంబేడ్కర్ కార్యాలయం ఉండకూడదనే ఉద్దేశంతో తమ కార్యాలయాన్ని ధంసం చేశారన్నారు. దీనిపై ఈ నెల 13వ తేదీన అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. న్యాయవాది సంకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందూ సంస్థల ఆస్తులలోకి క్రైస్తవులను రానిస్తారా అంటూ ప్రశ్నించారు. అదే విధంగా క్రైస్తవ సంస్థల ఆస్తులలోకి క్రైస్తవ ఇతరులు ఏ విధంగా వస్తారంటూ ప్రశ్నించారు. క్రైస్తవుల ఆస్తులను క్రైస్తవులే అనుభవించాలని చట్టంలో ఉందన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కొండపల్లి విల్సన్, కంభం ఆనంద్‌కుమార్, ప్రశాంతి పాల్గొన్నారు.

సమాజంలో తగ్గిపోతున్న మానవత్వం

తెనాలి: సైన్స్, టెక్నాలజీ రంగాల్లో ఎంతగానో పురోగమిస్తున్న నేటి కాలంలో మనుషుల్లో మానవత్వం తగ్గిపోతుండటం శోచనీయమని మండల తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ విచారం వ్యక్తం చేశారు. మానవత్వం మనిషి తనానికి ప్రతీకగా చెబుతూ, సమాజం కోల్పోతున్న మంచినీ, మానవత్వాన్ని మేల్కొలపటానికి స్వచ్ఛంద సేవా సంస్థ మానవత చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మానవత సేవా కార్యక్రమాల్లో తనను కూడా భాగస్వామ్యం చేయాలని కోరారు. మానవత, తెనాలి శాఖ సర్వసభ్య సమావేశం ఆదివారం స్థానిక ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజి లైబ్రరీ హాలులో నిర్వహించారు. తెనాలి శాఖ చైర్మన్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ అధ్యక్షత వహించారు. ప్రత్యేక ఆహ్వానితుడు, అమృతసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.రామమోహనరావు మాట్లాడుతూ తెనాలి ప్రాంతం తమకు ఎంతగానో ఇచ్చిందని, తిరిగి సేవ చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. మానవత రీజినల్ చైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంస్థ తెనాలి శాఖ చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు ప్రశంసనీయమని చెప్పారు. తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణను సత్కరించారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ కటకం వెంకట ప్రసాద్ (ఓంకార్ ప్రసాద్), ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్, కార్యదర్శి పి.వెంకట్, సంయుక్త కార్యదర్శి డీవీ సోమయ్యశాస్త్రి, మహిళా విభాగం అధ్యక్షురాలు కె.కల్యాణి, మొవ్వా సత్యనారాయణ, వెంపటి సత్యనారాయణ, ఆలపాటి వెంకట్రామయ్య, వై.రోహిణి, ఎ.లక్ష్మి, మానవత సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కేపీఎల్ స్కూల్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న కృష్ణప్రసాద్, రత్తయ్య

గుంటూరు ఎడ్యుకేషన్: ఏఎన్‌యూలో ఈనెల 22న జిల్లా క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన డాక్టర్ కేపీఎల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. జేకేసీ కళాశాలరోడ్డులోని కేపీఎల్ స్కూల్లో అండర్-14, 15, 16, 18 జిల్లాస్థాయిలో ఓపెన్ స్పోర్ట్స్ మీట్‌కు జిల్లా వ్యాప్తంగా 44 పాఠశాలల నుంచి 1,500 మంది క్రీడాకారులు పోటీపడ్డారని చెప్పారు. క్రీడా పోటీల్లో భాగంగా లాంగ్ జంప్, హై జంప్, జావలిన్ త్రో, 60 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకంతో పాటు షాట్ ఫుట్, లాంగ్ జంప్ విభాగాల్లో రజత పతకం, 600 మీటర్ల పరుగులో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నట్లు వివరించారు. ఈసందర్భంగా లాంగ్ జంప్‌లో డి.సాయి శరణ్య, హై జంప్‌లో షేక్ మెహరాజ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి.రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడాంశాల్లో అత్యుత్తమ శిక్షణ కల్పిస్తున్నామని, క్రీడా, సాంస్కృతిక, పోటీ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారని అన్నారు. ఈసందర్భంగా విద్యార్థులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు మౌనిక, ప్రేమ్‌కుమార్, దోనీ సుబ్రహ్మణ్యం, జాకబ్, దానియేల్‌ను అభినందించారు.

అధ్వానంగా రోడ్డు



గుంతల మయంగా మారిన ఇటీవల వేసిన బీటీ రోడ్

తాడేపల్లి పట్టణ పరిధిలోని కృష్ణా కెనాల్ రైల్వే పట్టాలు దాటేందుకు రైల్వే గేటు ఏర్పాటు చేశారు. ఆ గేటుకు ఇరువైపులా నూతనంగా బీటీ రోడ్ నిర్మాణం చేపట్టారు. అధికారుల నిర్లక్ష్యంతో ఆ రహదారి చిన్నపాటి వర్షానికే గోతుల మయంగా మారింది. పనిచేసే సమయంలో రైల్వే అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే కాంట్రాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించి నాణ్యతా లోపాలతో రోడ్డు నిర్మించారని, దానివల్లే ఈ రహదారిలో ప్రయాణించే వారికి ఈ కష్టాలు ప్రారంభమయ్యాయని ప్రయాణికులు వాపోతున్నారు. గొయ్యి వెంబడి గొయ్యి, మోకాలు లోతు గొయ్యలు ఏర్పడడంతో ద్విచక్రవాహనాలు మరమ్మతులకు గురి అవుతున్నాయని వాహనచోదకులు చెబుతున్నారు.

– తాడేపల్లిరూరల్

రా వాటర్ ప్లాంట్ 24 గంటలు రన్నింగ్‌లో ఉంచాలి

కార్పొరేషన్ కమిషనర్ పి.శ్రీనివాసులు

నెహ్రూనగర్: గుంటూరు నగర ప్రజలకు తాగునీరు అందించే ఉండవల్లి రా వాటర్ ప్లాంట్ 24 గంటలు రన్నింగ్‌లోనే ఉంచాలని, అందుకు తగిన విధంగా మోటార్లు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కమిషనర్ ఉండవల్లిలోని ముడి నీటి సరఫరా ప్లాంట్, రిజర్వాయర్లను పరిశీలించారు. తొలుత ప్లాంట్‌లోని మోటార్ల సామర్థ్యం, గుంటూరు నగరానికి ప్రతి రోజు పంపింగ్ చేస్తున్న నీటి వివరాలు, ప్రకాశం బ్యారేజ్‌లోని నీటి లెవల్స్, విధుల్లో ఉన్న సిబ్బంది తదితర అంశాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గుంటూరు నగరానికి తాగునీరు అందించే కీలకమైన ఉండవల్లి పంపింగ్ కేంద్రం పనితీరు మెరుగ్గా ఉండాలని పేర్కొన్నారు. పంపింగ్ కేంద్రం 24 గంటలు పని చేయాలని, ఉన్న మోటార్లకు అదనంగా మరో మోటార్‌ని స్టాండ్ బై గా ఉంచాలన్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, బ్యారేజీలో నీటి నిల్వ వివరాలను ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. ప్లాంట్ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్లాంట్ ప్రాంతానికి చుట్టూ కాంపౌండ్ నిర్మాణం చేయాలని ఎస్‌ఈని ఆదేశించారు. ఆయన వెంట ఎస్ఈ శ్యాం సుందర్, ఈఈ శ్రీనివాస్, డీఈఈ శ్రీధర్, గుంటూరు నగర రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి ఉన్నారు.

ప్రేక్షకులను ఆకట్టుకున్న శాస్త్రీయ గాత్ర సంగీత కచేరి



నగరంపాలెం: శ్రీకృష్ణాష్టమి పండుగ సందర్భంగా లక్ష్మీపురం శ్రీత్యాగరాజ కళావేదికపై ఆదివారం యువ కళాకారులతో శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహించారు. భారత్ వికాస్ పరిషత్ గుంటూరు శాఖ అధ్యక్షులు చలమయ్య ఆధ్వర్యంలో కచేరి నిర్వహించగా, కళాకారులు సంపూర్ణలక్ష్మి, ఎం.సరయుమాల్కోస్, శ్రీకర్, బి.బృంద, కె.లలిత రాజ్యలక్ష్మి, లక్షణ్య, రోహిత తమ గాత్రంతో వాగ్గేయకార కీర్తనలను అద్భుతంగా ఆలపించారు. ప్రేక్షకులను అలరించాయి. వయోలిన్‌పై పి.జయతి, మృదంగంపై సి.హెచ్.సూర్య వాయిద్యాన్ని అందించారు. కార్యక్రమంలో త్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్, సంస్థ కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి కె.శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం కళాకారులను, అతిథులను సంస్థ నిర్వాహకులు సత్కరించారు.